కర్నూలు జిల్లా దేవాలయాల ధర్మకర్తల ప్రథమ మహాసభ మే తొలివారం శ్రీశైలానికి చేరువలో గ్రామంలో జరుగనున్నది.

అభ్యర్థి సంతకం

మినహాయింపు

మినహాయింపు పద్ధతిలో పుండవలెను.

1. అభ్యర్థి పూర్తిపేరు (విడి అక్షరాలలో)
2. పూర్తి చిరునామా
3. అ. అభ్యర్థి దరఖాస్తు పెట్టిన ఉద్యోగపు గ్రేడు.
   ఆ నిర్దిష్ట హోదా ఇవ్వటానికి అతడు సంసిద్ధుడేనా.
4. జన్మతేదీ:
   ఎస్. ఎస్ ఎల్ సి సర్టిఫికేటుయొక్క గజటెడ్ అధికారిచే ధృవపరచబడిన ప్రతి జోడింపబడినదా
5. అభ్యర్థి హిందువు, నిమ్నజాతులు లేక నిమ్న తెగలు లేదా వెనుకబడిన తరగతులకు చెందిన వాడా, అభ్యర్థి కాను ఏ జాతికి, తెగకూ లేక తరగతికి చెందినవాడే చేర్కొనవలెను తహశీల్దారు కంటె తక్కువ హోదాకు చెందని రెవన్యూ అధికారి ఇచ్చు సర్టిఫికేటును దరఖాస్తుతో జతపరచవలెను.
6. తండ్రి పేరు
   పతివుద్దైతే అతని చిరునామా.
   వృత్తి.
7. అభ్యర్థి విశ్వాస్యతాపంచేసిన విద్యా సంస్థల పేర్లు
8. విద్యార్హతలు —ఉన్నత విద్యాయోగ్యతలు (గజటెడు అధికారిచే ధృవపరచబడిన సర్టిఫికెట్ల ప్రతులు జోడింపబడినవా)
9. రూ

పల్లెలలో కుటుంబ నియంత్రణ వైఫల్యం

శ్రీమతి దుర్గాబాయ్ వెల్లడి: సుశిక్షితులైన కార్యకర్తలు అవసరమని కృష్ణమాచారి సలహా

మద్రాసు, జులై 18: "పల్లెప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం విఫలమైంది. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ కేంద్రాల ఏర్పాటును ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో జోడించారు. ఈ రెంటిని విడదీసి విషయం పరిశీలనలో వుంది" అని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ చెప్పారు.

నిన్న పాయింట్రం ఆంధ్ర మహిళా సభ నర్సింగ్ హోమ్‌వద్ద కుటుంబ నియంత్రణ శిక్షణాకేంద్ర ప్రారంభోత్సవంలో కేంద్రం పుట్టుపూర్వోత్తరాలను వివరించేస్తూ శ్రీమతి గుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పైవిషయం చెప్పుకొచ్చారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి కేంద్రమునకు సారథ్యోత్సవం జరిపారు. సభకు శ్రీమతి ధన్వంతరి రామారావు అధ్యక్షత వహించారు.

అదేయాలోని ఆంధ్ర మహిళాసభ నర్సింగ్ హోమ్‌వద్ద ప్రారంభమైన యీ శిక్షణాసంస్థ భారతీయ ప్రభుత్వ సహకారంతో ప్రారంభమయ్యే మూడుసంవత్సరాలలో ఒకటి. ఆంధ్ర మహిళాసభ అజమాయిషీలో జరిగే ఈ సంస్థలో 12 నెలలపాటు 30 మందికి శిక్షణ ఇస్తారు. మిగిలిన రెండు కేంద్రాలను ఈ వారం కాగా పూరు, అలహాబాదులలో ఏర్పాటు చేస్తారు.

ఆంధ్ర మహిళాసభ కార్యదర్శి శ్రీమతి కామేశ్వరమంతిరావు సదస్యులకు స్వాగతము చెప్పారు.

ఈ సంస్థ చరిత్రను సంక్షిప్తముగా తెలియజేస్తూ, శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఇంకా ఇల్లా చెప్పారు: "కేంద్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమ మునకుగాను ద్వితీయ ప్రణాళికలో రు 6 కోట్లు ఏర్పాటు చేశారు. ఈ సంస్థలో శిక్షణ పొందినవారు పల్లెలో ఇచ్చే వైద్యఅధికారికి, సలహాలుపొందే వారికిమధ్య అనుసంధానోద్యోగులుగ పని చేస్తారు. శిక్షణ పొందేవారికి భారత ప్రభుత్వంవారు ఉపకార వేతనాలు ఇస్తున్నారు. ద్వితీయ ప్రణాళికాలంలో గ్రామ ప్రాంతాలలో 2000 లు, పట్టణ ప్రాంతాలలో 500 లు కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి వుంది. పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జనప్రదం అయింది. కాని ఇంతవరకు పల్లెల్లో 200 లు కేంద్రాలు మాత్రం ఏర్పాటైనాయి. పల్లెప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం విఫలమైంది.

కార్యకర్తలను తయారు చేయటం కష్టంగావుంది. తగినంతమంది స్త్రీలు శిక్షణకు ముందుకు రావటంలేదు. 400 మందిలోనుండి దరఖాస్తులు వచ్చాయి. అందులో చాలామంది పట్టభద్రులు, వివాహం అయినవారు కావున్నారు. ఈ పనికి అటువంటివారు తగినవారని నా అభిప్రాయం. శిక్షణపొందేవారికి ఒక గ్రంథాలయమును కూడా ఏర్పాటు చేయటం అవసరం."

శ్రీ వి. టి. కృష్ణమాచారి కుటుంబ నియంత్రణ శిక్షణసంస్థను ప్రారంభిస్తూ కుటుంబ నియంత్రణ కార్యక్రమ లక్ష్యం ప్రజలకున్న ప్రమాణమును పెంపొందింపటమేనని. ఈ కార్యక్రమమును సాంఘిక సంక్షేమ దృక్పథంతో చూడాలని కోరారు.

శ్రీమతిధన్వంతిరామారావు పలువురకాల సంక్షేమ కార్యక్రమమును కొనసాగిస్తున్నందుకు ఆంధ్ర మహిళాసభను అభినందించారు.

"కుటుంబ నియంత్రణ కార్యక్రమం మరికొందరైన కార్యకర్తలు లేనిదే జయప్రదంగా నెరవేరదు. తల్లుల విడ్డుల ఆరోగ్యం దృష్ట్యా ఈ దేశంలో కుటుంబ నియంత్రణ చాలా అవసరం. భారతప్రభుత్వం ఈ కార్యక్రమమునకు పూనుకున్నందుకు చాల సంతోషం. ఈ విషయంలో విడియ పడకలకింద ఏమీ లేగు. అసలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వివిధ దశలలోను కొన్ని శాస్త్రము బోధించాలని నా అభిప్రాయం" అని శ్రీమతి ధన్వంతి రామారావు అన్నారు.

డాక్టరు శ్రీమతి వేదమానికం వందన సమర్పణ చేశారు.

'అధికారంనుంచి తొలగించితే కమ్యూనిస్టులు ఏమీ చెయ్యలేరు'

రాష్ట్రపతికి కేరళనాయకుల హామీ

న్యూఢిల్లీ, జూలై 18: కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తక్షణమే తొలగించాలని నేడు రాష్ట్రపతికి కేరళ ప్రజాపోరాట సమితి నాయకులు శ్రీ పట్టం తానుపిళ్లై, విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ వివరించారు. కేంద్రం వెంటనే తోడ్పాటు చేసికోవాలని కూడా శ్రీ తానుపిళ్లై కోరారుకాని శ్రీ పద్మనాభన్ మాత్రం యీ విషయమై ఏమీ చెప్పకుండా కమ్యూనిస్టు ప్రభుత్వం తొలగే వరకూ తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

ఉదియలూరు రాష్ట్రపతితో పలువైపేసి నివేదికలు మాట్లాడాగా, శ్రీ తానుపిళ్లై ఒంటరిగానే రాష్ట్రపతిని కలిసికొన్నారు. శ్రీ పద్మనాభన్ వెంటదురాసీగా వ్యవహరించేందుకు శ్రీ పేలాయ: ఇ, విమోచన సమర సమితి కార్యాచరణ సంఘ అధ్యక్షుడు శ్రీ యం. సి. చెరియన్ వెళ్లారు. తొలుత తానుపిళ్లై డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలిసికొన్నారు.

అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించవలసిన అవసరాన్ని, తక్షణమే కేంద్రప్రభుత్వ అవసరాన్ని రాష్ట్రపతికి వివరించినట్లు శ్రీ తానుపిళ్లై చెప్పారు.

అధికారంనుండి తొలగిస్తే, కేరళలో కమ్యూనిస్టులు చిక్కులు తెచ్చిపెట్టరా అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ, అలాంటి పని కమ్యూనిస్టులు చేయలేరనీ, ఈ విషయాన్ని రాష్ట్రపతికి స్పష్టంగా చెప్పానని తెలిపారు. కమ్యూనిస్టు ప్రభుత్వం అజమాయిషీ ప్రభుత్వంగా వ్యవహరిస్తూ ఎన్నికలు జరపడానికి అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు "వారు రాజీనామా ఇవ్వలేదు. అందువల్ల ఈ ప్రశ్నకు తావులేదు" అని జవాబు ఇచ్చారు.

రాష్ట్రపతికి కేరళలోని పరిస్థితిని వివరించానని, కేంద్ర జోక్యంగురించి మాట్లాడబలం చేయలేదనీ శ్రీ పద్మనాభన్ తెలిపారు.

రాష్ట్రపతి చెప్పిన విషయాలను చెల్లడించడానికి నిరాకరిస్తూ, "రాష్ట్రపతితో జరిపిన సంప్రదింపులు మాకు సంతృప్తికరంగా ఉన్నాయి. అన్ని విషయాలను పూర్తిగా రాష్ట్రపతికి వివరించాం; ఆయన ఎంతో సానుభూతితో విన్నారు" అని చెప్పారు.

ఇతర కాంగ్రెసులో సంభవించే పరిణామాలకు భయపడి కేరళలో కేంద్రం జోక్యం చేసికోలేక పోతోందన్న కమ్యూనిస్టుల ప్రచారాన్ని ప్రస్తావించి, ఈ విషయాన్ని, కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ఇతరం కొత్త ప్రచారాన్ని రాష్ట్రపతి దృష్టికి తెచ్చినట్లుకూడా శ్రీ పద్మనాభన్ చెప్పుకొచ్చారు.

రాష్ట్రపతితో సంప్రదింపుల అనంతరం శ్రీ పద్మనాభన్ కేంద్రహోంమంత్రి శ్రీ పంత్‌ను కలిసికొని, కేరళలోని పరిస్థితిని వివరించారు.

అనంతరం రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాంను కలుసుకొన్నారు.

శ్రీ తానుపిళ్లైకూడా నేటిసాయంకాలం శ్రీ పంత్‌ను కలిసికొన్నారు.

పిమ్మటనుండి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇక్కడకు రేపు వస్తారు. శ్రీ తానుపిళ్లై, శ్రీ పద్మనాభన్ ప్రధానినికూడా కలిసికొంటారని తెలుస్తోంది

కేరళ కాంగ్రెసధ్యక్షుడు మన్నంలీను పారీ కాయకుడు మహమ్మద్ కోయ రాష్ట్రపతిని, కేంద్రమంత్రులను కలిసికొనేందుకు ఇక్కడకు వచ్చారు. కేరళలోని పరిస్థితి చక్కబడడానికి కేంద్రజోక్యం అత్యంతావశ్యకమని తీయన అన్నారు.

భారత దళిత సేవక సంఘం విజ్ఞప్తి

పూనా, జూలై 18: కేరళలో ఎన్నికలు జరపడానికిముందే రాష్ట్రపతి పాలనను పొడిగించాలనీ, కేరళలో కమ్యూనిస్టులు పిటర్ల జాబితాలను తొలగించేస్తారనీ దళితజన సంఘం అధ్యక్షుడు శ్రీ రాజ్ భోజ్ తెలిపారు. తీయన శ్రీ పంత్‌ను ఢిల్లీలో ఈ వారం మొదట కలిసికొన్నారు.

నాగార్జునడామ్ ఎత్తు తగ్గించరాదు

శ్రీ ఎస్. జి. రంగా విజ్ఞప్తి

నిడుబ్రోలు, జూలై 16: జాగార్జునసాగరం డామ్ ఎత్తు తగ్గించవలసివచ్చినందుగాను కృష్ణా జిల్లా సంఘం నిధార్పు చేసినదని తెలుసుకొని, అట్లా తగ్గించడం ప్రమాదకరమని భారత ప్రభుత్వానికి పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎస్. జి. రంగా వ్రాశారు. డామ్ ఎత్తు తగ్గించితే ఉదయగిరి, కనిగిరి, మార్కాపురం, పల్లగొండ, నందిగామ, మూలపాడు మంచి తాలూకాలకు సాగార్జునసాగరం ప్రాజెక్టు ప్రయోజనాలు అందవు కనుక మొదట పరిశీలించిన ఎత్తుప్రకారం నాగార్జునసాగర డామ్‌ను కట్టించవలసినదిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు త్రికరణశుద్ధిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ నెహ్రూకు సందిగ్ధావస్థ

కేరళ పరిస్థితి: అమెరికన్ పత్రిక వ్యాఖ్య

బోస్టన్, జులై 18: ప్రస్తుత పరిస్థితులలో వలయాద్రి ప్రభుత్వాన్ని రద్దుచేసి, అధర్మ ప్రభుత్వం కలకాలపాటు ఎన్నికలు జరపడమే మంచిదని అమెరికన్ పత్రిక "క్రిస్టియన్ సైన్స్ మానిటర్" నేడు వ్యాఖ్యానించింది. ఆ సంపాదకీయంలో ఇంకా ఇలా వ్రాసింది.

"కేరళ కమ్యూనిస్టుప్రభుత్వం అవ్యాతిపాలు గావటం, టెలిటెక్ కల్లోలం మూలంగా దేశంలో శ్రీ నెహ్రూకు కమ్యూనిస్టులను నిర్దాక్షిణ్యతతో ఎదుర్కోవడానికి బలంచిక్కింది. అయితే ఆయన ఇప్పుడొక సందిగ్ధావస్థలో చిక్కుకున్నారు. కేరళ ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతిపాలన కొనసాగిస్తే, కమ్యూనిస్టులకు తప్పక ఎన్నికల టికెట్ దొరుకుతుందన్న ఆశ కలిగించినట్లవుతుంది. పోనీ రద్దుచేయకుండా వుంటే, కమ్యూనిస్టు ప్రభుత్వం తన పార్లమెంటరీ బలాన్ని రాజ్యాంగబద్ధంగానే కాక ఇతర మార్గాలద్వారా కూడా బలపరచుకుంటుంది. ఉదా: పోటర్ల జాబితాల 'సవరణ' ఒకటి. ఏదయితేనా ఏదో ఒకటి త్వరలో తేలాలన్నదానికై సందేహం అక్కర్లేదు."

పోలండ్ ఎల్లల రక్షణ

కృష్చేవ్ హామీ

మెక్సిన్, జూలై 17: పోలండ్ పరిసరాల్లోని దేశాలను తమ స్వాధీనపరచుకొంగా భావించి పోలిస్టు దేశాలు తొడ్పడతాయని పోలియట్ ప్రధానమంత్రి శ్రీ కృష్చేవ్, యిక్కడ 80 వేల జన సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చెల్లడి చేశారు.

పోలెండునుగురించి ఎవరైనా దురుద్దేశంతో ఉంటే, సోవియట్ యూనియన్ లాంటి మిత్రులు యింకా యితర పోలిస్టు దేశాలన్నీ దానికి అండగా ఉన్నాయన్న సంగతిని గుర్తించాలని నేను హెచ్చరించారు. శ్రీ కృష్చేవ్ ప్రసంగానంతరం సభలో దీర్ఘ హర్షధ్వానాలు చెలరేగాయి.

"పోలిష్ ప్రజల ప్రక్క ప్రక్కన నేనిచ్చి మేము పోరాటం సాగిస్తామని, యిక్కడ, పోలెండులో పడవ టిగా పడ ఉన్న యీ పట్నంలో ముఖ్యంగా ప్రకటించటం అవసరం' అని సోవియట్ ప్రధాని చెప్పారు.

అంతర్జాతీయ విషయాలపై యీయన అంతగా ప్రసంగించలేదు. బెర్లిన్, బాల్టిక్ అణ్వస్త్రరహిత మండలాలను గురించి సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలనే, శ్రీ కృష్చేవ్ మళ్ళీ యిక్కడ గూడా పేర్కొన్నారు.

రాయబారాల ద్వారా సాధించలేని పనుల్ని లేవి లేవన్నారు.

ఈ ప్రసంగానికి ముందు శ్రీ కృష్చేవ్‌కు మెక్సిన్ గౌరవ పౌరసత్వాన్ని నగర స్వేచ్ఛను యిచ్చి సన్మానించారు. ఈ సన్మానోత్సవానికి పోలెండ్ ప్రధాని శ్రీ సైరాకీవిచ్ గూడా హాజరైనారు.

'కేరళలో కేంద్రం జోక్యం తప్ప మార్గాంతరం లేదు'

మొరార్జీ హెచ్చరిక: మధ్యలో ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధం కాదని వివరణ

అహమ్మదాబాద్, జులై 18: కేరళ పరిస్థితి చక్కదిద్దటానికి కేంద్రం జోక్యం తప్ప మరో మార్గంలేదని, మధ్యంతరపు ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్య విరుద్ధమని అనుకోడం పొరపాటని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ గుజరాత్ ప్రాంతీయ కాంగ్రెస్ సమావేశంలో చెప్పినట్లు, ఒక ప్రతినిధి తెలియజేశారు.

కేరళలో ఇప్పుడు ఎన్నికలు జరపడం ఎన్నడూ జరుగని సంఘటన అనిదానికి ఒక ప్రత్యేకత ఆపాదించడం తగదని అంటూ శ్రీ మొరార్జీ ఇలా చెప్పారట:

"బ్రిటనులోకూడా ప్రభుత్వం తనకు వ్యతిరేకభావం కాగా పెరిగిపోతోందని భావించేపక్షంలో రాజీనామా చేసి క్రొత్త ఎన్నికలకు అవకాశం కలిగించడం ఆచారం. కనుక ఇది ప్రజాస్వామ్యంకాదనడానికి ఎలా వీలు? కమ్యూనిస్టులు పవ్యమైన రీతిలో తమ అధికారంలోకొచ్చారు. కాని వారు నియంతృత్వాన్ని జరిపే పద్ధతికి పెడదివవారు. ఆ సిద్ధాంతాన్ని ప్రజాస్వామిక సంస్థలద్వారా ప్రవేశపెడుతున్నారు. ఈ రెంటే పక్కోళ్లవలం ఎలా సాధ్యమో / కాకర్థంకాగు. కనుక నే కేంద్రదర్శ మినహా మరోమార్గంలేదు, పరిస్థితిని చక్కదిద్దడానికి."

పనాజీలో శ్రీ యం. యస్. ధేబర్ ప్రసంగిస్తూ కాంగ్రెసు ఈ ఉద్యమంలో ప్రవేశించినందువల్ల నే హింసాత్మక స్వయాపంథరిందలేదన్నదనికూడా ఈ ప్రతినిధి చెప్పారు. ఇంకా ఇలా అన్నారట:

"ప్రతిపక్షాల పథకాలు కమ్యూనిస్టులు కూడా పన్నుతున్నారు. కాని వారికి పౌర్జన్యాలు జరగడంలేదు. ప్రధాని శ్రీ నెహ్రూకూడా ముందు కేరళగురించి ఒక అభిప్రాయం పెట్టుకున్నారు. కాని వారు కేరళకెళ్ళి స్వయంగా చూసి వచ్చాక తమ అభిప్రాయం మార్చుకోక తప్పలేదు. దీనికి ఈనాడు కేరళ ఉద్యమం కొన్ని పట్టణాలకే పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తిగా పాగుతోంది. మొదట్లో ప్రభుత్వాన్ని బలపరిచినవారుకూడా ఇప్పుడు తమ పొరపాటు గుర్తించారు. ఇదే తిరుగు బాటుకు మూలకారణం."

సమావేశం మూడుగంటలపాటు జరిగింది.

కేరళలో ప్రత్యక్షచర్య: మునిసభివర్ణన

కేరళ ప్రజల విమోచన సమరానికి సహాయంగా నిధి పోగుచేసేందుకు శ్రీ కె. ఎం. మునీ అధ్యక్షతన బొంబాయిలో కేరళమిత్రులు అనే సంఘం ఒకటి ఏర్పడింది.

శ్రీ మునీ ఈ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, కేరళలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు, 1930 లలో బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా జరిగిన దానికంటే ఎక్కువ గాంధేయ పద్ధతిలో జరుగుతున్నదని అన్నారు.

కాశ్మీర్ తగాదా

పాకిస్తాన్ బెదిరింపు

కరాచీ, జులై 18: కాశ్మీర్ సమస్య, నీటికాల్వల సమస్య, సవ్యంగా పరిష్కారం కాని పక్షంలో, ఒక్కభారత వర్షమేగాక, అఖిల ప్రపంచము గూడా శాంతిని కోల్పోయే పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరిస్తూ, పాక్ ప్రభుత్వం ఒక వ్యాసాన్ని పత్రికలలో ప్రకటనకు జారీచేసింది.

"పాకిస్తాన్, ప్రపంచం" అన్న శీర్షికతో యీ వ్యాసాన్ని పాక్ పత్రికలు ప్రకటించాయి. ఇందులో ఇంకా ఇట్లా వుంది: "కాశ్మీర్ సమస్య సంగతి ఎట్లావున్నా, నీటి కాల్వల వ్యవహారం కొంత మార్గంలోపడినట్లు తోస్తోంది. త్వరలో యీ తగాదా పరిష్కారం కావాలని, కాగలదని పాకిస్తాన్ ఆశిస్తోంది.

"తమ నీటికాల్వల సమస్య, కాశ్మీర్ సమస్య పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్యలని జిజ్ఞాసువులైన జనరల్ అయూబ్ ఖాన్ అన్నారు.

"అన్ని విషయాలలోను పాకిస్తాన్ సంబంధాలు బాగానే వున్నాయిగాని, ఒక్క భారతదేశంతో మాత్రమే, అవి ఉండవలసిన విధంగా లేవు. జరిగిన 11 సంవత్సరాలనుంచి భారతదేశం కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం ఆలస్యమవుతోంది. సమితియొక్క భద్రతా సంఘం చేసిన అన్ని ప్రతిపాదనలను భారతదేశం తిరస్కరిస్తూ వచ్చింది.

"కాశ్మీర్ భవిష్యత్తును నిష్పాక్షికమైన జనవాక్యంద్వారా తేలుస్తానని 10 సంవత్సరాల క్రిందట భారతదేశం హామీ ఇచ్చింది. ఆ వాగ్దానాన్ని భారతదేశం పాలించాలని పాకిస్తాన్ కోరుతోంది. ఈ సమస్యకు న్యాయంగా వుంటే పరిష్కార మార్గం అంటూ త్వరగా పడిరాకపోతే, ఒక్కభారత దేశంలోనేగాక, అఖిల ప్రపంచంలోను గూడా శాంతికి ఉపద్రవం వాటిల్లేపరిస్థితి ఏర్పడుతుంది.

"పాకిస్తాన్ అవసరాలు ఏమిటో, వాటినిబట్టి, పాకిస్తాన్ విదేశాంగ విధానం నిర్ణయం అయింది. పాకిస్తాన్ శాంతికోసం కృషిచేస్తుంది. సమితి మార్గాలను, ప్రయోజనాలను మనస్సులో పెట్టుకు వస్తుంది.

విశాఖలో డ్రైడాక్ అవసరం

(1 వ పేజీ తరువాయి)

నిదేశాలకు చెందిన నౌకల మరమ్మతు వల్ల కూడా ఆదాయం పెరుగగలదనీ, ఈ పరిశ్రమ మొత్తం పని పాలీజారు. 10 కోట్ల నుంచి 15 కోట్లవరకూ పెరుగగలదనీ, దేశంలోని రేవులన్నింటిలోనూ ఈ మరమ్మతు పొదుపుల్యాలను పూర్తిగా కల్పిస్తే నిదేశ పంథాల నుంచి కూడా మరమ్మతుకు పని రాగలదనీ ఈ సంఘం వారు పేర్కొన్నారు.

మరమ్మతు చార్జీల పెరుగుదల

భారతదేశంలో నౌకల మరమ్మత్తు చార్జీల పెరుగుదల వల్లనే మరమ్మతుల కోసం విదేశ రేవులకు నౌకలను పంపడం జరుగుతోందనీ, యిందుకు కారణమైన లోపాలను తొలగించాలనీ, ఇందులో ఎక్కువభాగం నౌకల మరమ్మతుదార్ల వల్ల కావడంవల్ల ప్రభుత్వం, అందుకు సంబంధించిన అధికారులూ యీ విషయాన్ని పరిశీలించి పరిష్కారమార్గాలన్వేషించాలని ఈ సంఘం నిధార్పు చేశారు. ఇతరత్రా యిట్టి పొదుపుల్యాలేని సందర్భంలో పడుకు లంకింపడానికి రేవ్తు, క్రేన్లు, క్రేన్లు, యంత్రాలు, మరమ్మతుకు సంబంధించిన యితర పొదుపుల్యాలను కల్పించడం రేవు అధికారులయొక్క కార్యతనీ, ప్రభుత్వమూ, రేవు అధికారులూ యీ విషయాన్ని గుర్తించేటంతవరకూ వేచి వుండకూడదనీ, ఈ పరిశ్రమయొక్క అవసరాలను గుర్తించి ఎట్టి ఆలస్యం చేయకుండా తగుచర్యలు తీసుకోవాలని ఈ సంఘం కోరింది.

ఈ సంఘం దేశంలోని వివిధ రేవులలోనూ నౌకల మరమ్మతుకు ప్రస్తుతంగల పొదుపుల్యాలను పరిశీలించి నిధార్పు చేసింది.

కలకత్తా, బొంబాయి రేవులలోని డ్రైడాకుల పక్రమనిర్వహణ, పొదుపుల్యాల కల్పన విషయాలలో ఈ సంఘం చేసిన నిధార్పులను అమలు జరిపితే వాణిజ్య నౌకలకుగాను ఆ రెండు రేవులలో అదనంగా డ్రైడాకులను నిర్మించవలసిన అవసరం ప్రస్తుతానికి వుండదు. అయితే కొత్త డ్రైడాకులను ముఖ్యంగా విశాఖపట్టణం, కొచ్చిన్ రేవులలో నిర్మించాలనీ, అందువల్ల ఈ పరిశ్రమ విస్తృతం కావడానికి అవకాశం ఏర్పడగలదనీ నిధార్పు చేశారు.

కలకత్తా, బొంబాయి రేవుల రెండింటిలోనూ పూర్తి హంగులుగల 12 రేవులను నిర్మించాలన్నారు. విశాఖపట్టణం, మద్రాసు, కొచ్చిన్ రేవులలోని కొత్త రేవులలో ఒక్కొక్కదానిని మరమ్మతులు కొనసాగించడానికి అన్ని హంగులూ కల్పించాలన్నారు. రేవు అధికారుల ఆధీనంలోగల డ్రైడాకులలో అత్యవసర పొదుపుల్యాలను కల్పించాలనీ, మరమతులు పొగిండడానికి ప్రత్యేకించిన రేవులలో కూడా అట్టి పొదుపుల్యాలు కల్పించాలన్నారు.

విశాఖపట్టణం, మద్రాసు, కొచ్చిన్ కాండ్లా రేవులలోని పక్కుపాపులలో మరమ్మతులు అవసరమైన వాణిజ్య నౌకలకు కూడ పొదుపుల్యాలు కల్పించాలన్నారు.

అఖిల భారత సంస్థ

నౌకల మరమ్మతుదార్లు, నౌకా నిర్మాణదార్లూ గల ఒక అఖిలభారత సంస్థను ఏర్పాటుచేయడం అవసరమనీ, ప్రభుత్వం దానిని ప్రోత్సహించి, పరిగణించాలనీ యీ సంఘం సూచించింది.

నౌకల మరమ్మతుదార్లూ, నౌకల నిర్మాతలు, నౌకలయజమానులూ, ప్రముఖ రేవుల అధికారులూ, ప్రభుత్వ శాఖలయొక్క ప్రతినిధులతో కూడిన అఖిల భారత సలహాసంస్థను కొనసాగించాలనీ, కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ మంత్రి దానికి అధ్యక్షుడుగా ఉండాలనీ, ఈ పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాలపైనా ఆ సంఘం ప్రభుత్వానికి సలహా ఇవ్వాలనీ నిధార్పు చేశారు. ఇతర ప్రధాన రేవులలో మరమ్మతు పొదుపుల్యాలు కల్పించేటంతవరకూ బొంబాయి, కలకత్తా రేవులలో ప్రస్తుతానికి సంఘాలకు మాత్రమే అవకాశం వుండాలి. మరమ్మతు పొదుపుల్యాల పెంపుదల, డ్రైడాకుల నిర్మాణ పద్ధతులు, పరిశ్రమల కొరతలకు సంబంధించిన విషయాలను ఈ సంఘాలు పరిశీలించాలి.

షిప్పింగు స్టోర్సు

నౌకల మరమ్మతుకు అవసరమయిన పరికరాలూ, షిప్పింగు స్టోర్సులను దేశంలోనే ఉత్పత్తిచేయడానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలి. తూలోగా దినుమతి లైసెన్సులకు బదులే దరఖాస్తులను పడలింపుదృష్టితో పరిశీలించాలి.

నౌకల మరమ్మతుకు సంబంధించిన కట్టడ్సు నిబంధనలు ఈ పరిశ్రమయొక్క ముఖ్యావసరాలను గమనించడం లేదనీ, ఈ పరిశ్రమకు అందువల్ల నష్టం కలుగుతున్నదనీ ఈ సంఘం సూచించారు.

నౌకల మరమ్మతులుచేసే పక్కుపాపులు ఇతర కార్యకలాపాలను నిర్వహించరాదనీ, అవసరమైతే నౌకాదళానికి, రేవు అధికారులకు, యితర ప్రభుత్వశాఖలకూ, షిప్పింగు కంపెనీలకూ అవసరమైన చిన్నపైజా నౌకలను ఆ పక్కుపాపులు నిర్మించవత్తుననీ, విడిభాగాలను తయారుచేయ వచ్చుననీ ఇందుకు సంబంధించిన పథకాలను ఆ పక్కుపాపులవారే రూపొందించాలనీ, ప్రభుత్వం ధనసహాయం చేసి, ప్రభుత్వశాఖలు తమకు అవసరమయిన వాటికి ఆ పక్కుపాపులకు ఆర్డర్లుపంపి ప్రోత్సహించవచ్చునని యీ సంఘం నిధార్పు చేశారు.

టెండరు నోటీసు

చిలకలూరిపేట పంచాయతీ

యీ పంచాయతీ తాలూకు యీ దిగువ పనులకు సీల్డు టెండర్లు తి 27-7-59 నేడు పొయింట్రము 4 గం. లకల్లా పంచాయతీ ఆఫీసులో యీ దిగువ పంథకము చెసినవారిచే గాని, వారివల్ల అధికారము పొందినవారిచే గాని తీసికోబడి అదేరోజున 4.30 లకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1959-60. సం॥ పన కావలసిన	డిపాజిట్లు
(1) స్టేషనరీ పొదుపుల పట్టయి	రు 20/-
(2) కర్పూర బిన్నీ పొదుపుల పట్టయి	20-/
(3) పిధిదీపములుల్లో కెల్లకిర్సనాయిలు అగ్గిపెట్టెలు	20/-
(4) పాకీబండ్లు లాగుటకు దుస్తులు కేక ఎద్దులు పట్టయి	80/-
(5) ఎద్దుల్లో కావలసిన మేత, తవుడు పట్టయి	20/-
(6) కెన్‌పూల్ బండ్లు పట్టయి (రెండు బండ్లు) (100 గేలన్లు కెపాసిటీ టాంకు కలది)	100/-
(7) సిమెంటు కూడులు.	
3 అ. డయామీటరు-6 అ. పొడవుగలవి. 25 Nos	
1½ 0 అ. ,, 6 అ. 25 ,,	100/-
1' 0 అ. ,, 6 అ. 25 ,,	

(N. B. గవర్నమెంటువారిచే అమోదింపబడిన కంపెనీల మాత్రమే)

(8) కస్తూరిబా రోడ్డుకు కాలువేయుట పు ఎస్టిమేటు రు 17500/-	875/-
(9) మంత్రి కొండయ్యవీధిలో 9" కాలువలు నిర్మించుట. ,, రు 3850/-	195/-

చిలకలూరిపేట,
తి. 11-7-59.

(SD) యం. రాధాకృష్ణమూర్తి,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.



మీరు లఘుపారిశ్రామికులా?

ఇది మీకు ప్రయోజనకారి

దేశమందలి పారుపుల వృద్ధిపొందించే కార్యక్రమంగా తక్కువ పెట్టుబడి నిర్వర్తించేదృష్టిలో లఘుపరిశ్రమలకు సహాయనిమిత్తం, ఆంధ్రప్రదేశ్ గల, తదితర సంస్థలతో ఏకీభవించుచూ, స్టేట్ బ్యాంక్ 1956 లో వారికి సహకార అప్పు పదుపాయములను గలిగించుటకు కొద్ది నిముషిత స్థానములంగా ఒక ప్రారంభక పద్ధతిని పథకము పొగించినది.

ఆ పద్ధతి కాసుగా పడచి సౌకర్యత పొందినది. గనుక మొదట ప్రారంభక స్థానములందు మాత్రమే సమకూర్చబడి యున్నట్టి ధారాళమైన సదుపాయములను దానియొక్క శాఖలన్నిటి యందును ఈ బ్యాంకు యిప్పుడు సమకూర్చ సంసిద్ధమై యున్నది.

మీకు ఆర్థిక సహాయము కావలసియున్న యెడల మీ సమీప శాఖాధి ఏజెంటుతో ఆ విషయముల గురించి ఎందుకు సంప్రదించ గూడదు? మీకు సహకరించే అవకాశం కోసం అతను సంసిద్ధుడై యుండును. మరియు మీ దరఖాస్తును, అవసరమైతే ప్రభుత్వ మరియు తదితర అధికారులకు సంతసముతో పంపును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారతదేశమందలి ప్రముఖ బ్యాంక్

SISTA'S-SB-24

దక్షిణ రైల్వే

నోటీసు

గుంటూరు, కొప్పాడి, జాలార్పేట, చిత్రగుంట, కడప, సత్తి, ద్రోణాచలం, బళ్ళారి, హుబ్లి, లోండ, మిరాజ్, ధర్మవరం, ధనుష్కోటి, నిడదవోలు స్టేషన్లలో రైల్వే డిపార్టుమెంటువారిచే జరుపబడు శాఖాహార ఫలహారశాలలలో తయారుచేయు ఫలహారములను, పానీయాలను ఫ్లాట్ ఫారంమీద, రైలుప్రక్కన కమిషన్ పద్ధతిమీద అమ్ముటకు విడివిడిగా కాంట్రాక్టులను తీసుకొనుటకు దరఖాస్తులు కోరడమైనది. కాంట్రాక్టు కాల పరిమితి మూడు సంవత్సరములు. షెడ్యూల్డు జాతులకు/తెగలకు చెందినవారికి ప్రాముఖ్యత యివ్వబడును.

కాంట్రాక్టుయొక్క ముఖ్య షరతులు:

(a) అడ్మినిస్ట్రేషన్‌యొక్క కాంటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంటు వారిచే ఫలహారశాలలో పంపబడిన లేక తయారుచేయబడిన ఫలహారములను లేక పానీయాలను, అన్నిటిని లేక కొన్నిటిని మాత్రము కమిషన్ ఏజంటునకు, లేక అతనిచే నియమింపబడిన పండార్లకు రైల్వే అడ్మినిస్ట్రేషన్‌వారు సప్లయి చేయుదురు. కమిషన్ ఏజెంట్లు ఉద్యోగులు వాటిని ప్రయాణీకులకు అడ్మినిస్ట్రేషన్‌వారు నిర్ణయించు ధరలకు అమ్మవలెను.

(b) కమిషన్ ఏజంట్లకు రూపాయికి 12 నయా పైసల వంతున కమిషన్ చెల్లింపబడును. రూపాయికంటే తక్కువ మొత్తమునకు కమిషన్ లేదు

వసంతకుసుమాకరము
అతిమూత్రమునదుమేహమునివారించుచు
బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నేత్రములవటుత్వము బలము
సంతోషముకలిగించును.
సువర్ణక్షీరాదిరసము
అగ్నిమాంద్యము అజీర్ణము పోగొట్టును.
శాస్త్రీయమైన తయారీ దోషదమములు లభించును
శ్రీభుజంగరాజైవద్యశాల
తాళ్లపేట(పోస్టు)కూచిపూడి గోదావరిజిల్లా

ఆగ్నేయ రైల్వే
అమ్మకం నోటీసు

ఇంగుమూలముగ తెలియజేయడమేమనగా, విశాఖపట్నం కొనుగడ్డ 1 బస్తా ఫ్లాన్డర్ ఆఫ్ పారిస్ పౌడర్, 17 కేర్లు తూకము, రైల్వే మరియు ప్రైవేటు మార్కు లేక, గ్రాడెన్సు ఎంట్రీ XX/ది 1/1 విశాఖపట్నం కోడ్ గ్రేండ్ ట్రాన్ క్లిక్ మెంటు కోడ్ బాక్ నెం NR 68200 లో డి-అన్ కైలుద్వారా 12-12-1957 తేది అంగుకొనుబడి, అప్పటినుంచి కాస్యత, సంబంధము లేక యున్నది సదరు బస్తాను విశాఖపట్నం కొను గూడ్సుషెడ్ ఆవరణలో 8-8 1959 శనివారం ఉ॥ 9 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును

వేలం పాడదలచినవారు పరికరములలో హాజరు కాగ రక్షమైనది

వేలం షరతులు నిబంధనలు విశాఖపట్నం కొత్త స్టేషన్ మాస్టరు గుమస్తా నుండి పొందవచ్చును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ పరిస్థితి పరిస్థితులనుగురించిన్నీ మీకు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయలేది, మీ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ పంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీము, గుణించి, మీకు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, పంతానము, నిధిని క్షేపణములు, లాటరీ, అక్రమద్రవ్యలాభము మొదలగు వి నిగురించి స్పష్టముగా మూసవాతిగా వ్రాసి రు 1-4 0 లకు మాత్రము వి పి గా పంపగలము (వి పి చార్జీలు ప్రత్యేకం) పుట్టగారుమాసు లేవైనా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన జోస్యాన్ని మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt DevDutt Shastri Raj jyotishi (AP 3) Jullundur City



సంధ్యాకాలములో
గాలి కెగిరి తెల్లని వస్త్రం..

మెట్టూరు మల్లులు & లాంగ్‌క్లాత్

తయారు చేయువారు:
మేట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
మేట్టూర్ డాం ఆర్ ఎస్ సేలం జిల్లా

సేలింగ్ ఏజంట్లు:
డబ్ల్యు ఎ బియర్డ్‌సెల్ & కం
(ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-1

Printed & Published for Nageswar Rao Estates (Private) Ltd by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St Madras-1 Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.

క్రీడారంగం

స్టాఫర్డ్ కప్ ఫుట్‌బాల్: హైద్రాబాద్ అఖండ విజయం

ఫైనల్స్‌లో 5-0 గోలుల తేడాతో టెలిఫోన్ ఇండస్ట్రీస్ జట్టు ఓటమి

బెంగుళూర్, జూలై 18 స్టాఫర్డ్ ఛాలెంజ్ కప్ సోకర్ టూర్నమెంటుల్లో హైద్రాబాద్ అసోసియేషన్ ఇండియన్ XI టెలిఫోన్ ఇండస్ట్రీస్‌జట్టును 5-0 గోలుల తో ఓడించి ఫైనల్సులో విజయాన్ని ట్రాఫీని సాధించి ది

ఇంతవరకు రెండుసార్లు యీ ఫైనల్సు ఆట డ్రాఅయింది ఇవాళ హైద్రాబాదీ జట్టు బ్రహ్మాండంగా ఆడి టెలిఫోన్ జట్టును ఘోర పరాజయంపాలు చేసింది

హైద్రాబాద్ ఆట గాళ్లలో హమీద్ 17 ఏళ్ల పుర్రవాడు-మహా అద్భుతంగా ఆడాడు ఆట ప్రారంభమైన 10 నిముషాల్లో అతడు ఒక గోలు కొట్టాడు. తరువాతకూడా యితని ఆట చాలా బ్రహ్మాండంగా ఉంది బంతిని కదపటంలోను అందించటంలోను తన్ని ఒంలోను ఎత్తులు వేయటంలోను 17 ఏళ్ల వయస్సుగల యీపుర్రవాడు అత్యద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు

ఆట ప్రారంభమైనప్పటి నుంచీ కూడా ఆట ఉత్సాహకరంగా నడిచింది ఆట 18 నిముషాలు నడిచిన తరువాత హమీద్ జాల్కికర్ లో విజృంభించి యింకొకటి కొట్టాడు ఈ బంతిని జాల్కికర్ టెలిఫోన్ జట్టు గోలు లోకి కొట్టాడు అనంతరావు జారిని ఆపలేకపోయాడు కాని మూవర్ అడ్డుపడి ఆబంతిని అతనిలోకి కొట్టాడు కాని లాభంలేకపోయింది అనంతరావు తేరుకునేలోపలే హమీద్ పరుగెత్తుకొనివచ్చి బంతిని గోలులోకి కొట్టేశాడు ఆతరువాత మరికొంత సేపటికి జాఫర్ యింకొకటి కొట్టాడు

నిమ్మట జట్టులు ప్రక్కలుమారాయి అయినా టెలిఫోన్ జట్టు అదృష్టం మాత్రం మారలేదు ద్వితీయార్థం ప్రారంభించగానే ఉస్మాన్ ఒకగోలు కొట్టాడు, టెలిఫోన్ జట్టు నిస్సహాయపోయింది కృష్ణకాట్టి కె ఆంతోనీలు తమ జట్టును రక్షించాలని ప్రయత్నించేశారు కాని లాభం లేకపోయింది హైద్రాబాదు రక్షణబలమును టెలిఫోన్ జట్టుకు గుర్తు ద్యమైపోయింది. ఆట ఇంకా 10 నిముషాలకు ముగుస్తుందనగా జాఫర్ ఇచ్చిన బంతిని అందుకుని ఉస్మాన్ మరొకగోలు కొట్టాడు. హైద్రాబాద్ జట్టు విజృంభిణాన్ని టెలిఫోన్ జట్టు ఏ విధంగా నను తిట్టుకోలేకపోయింది

ఆట ముగిసనతరువాత బెంగుళూరి మేయర్ శ్రీ జాకారుణకెట్టి హైద్రాబాద్ జట్టు కెప్టెన్ అజీజ్‌కు ట్రాఫీని ఇచ్చారు ఇరువైపు ఆట గళ్లకు గూడా కప్పులు బహూకరించారు

హైద్రాబాద్ జట్టులో ప్రసాదరావు అజీజ్, ఖలీమ్ ఎడ్వర్డ్సు పాలే, యూసఫ్ ఖాన్, జాఫర్, హమీద్, ఉస్మాన్, జాల్కికర్, జాఫర్ కాలు ఆడారు

టెలిఫోన్ జట్టులో అనంతరావు మాధవన్, రంగప్పాలే, బాసుగోవరాజా, రామన్న, జోకెలిగం, కుమారస్వామి, రామకృష్ణ, కృష్ణకెట్టి, హరికృష్ణ కె ఆంతోనీలు ఆడారు.

రిఫరీగా యూసీన్, లైన్స్‌మెన్‌గా ఖాదర్, అక్కన్నయ్యలు పనిచేశారు

ఈ ఆటల్లో ఇప్పటికే తొమ్మిదిసంవత్సరాలక్రితం హైద్రాబాదీ ఒకసారి యీ ట్రాఫీని పొందించింది ఇది 1950 లో మాట అప్పుడు హైద్రాబాదీ ఫిల్టుబాయిస్ అసోసియేషన్ వారు దీనిని గెల్చుకున్నారు. 1959 లో మళ్లీ యిప్పుడు హైద్రాబాద్ అసోసియేషన్ జట్టు యీ ట్రాఫీని జయించింది

ఎరయుసి. ఫుట్‌బాల్‌లో బదర్స్ క్లబ్ విజయం

మద్రాస్, జూలై 19 మద్రాస్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్నటి బదర్స్ క్లబ్ జట్టు హార్కుటోన్ బొమల్స్ జట్టును 5 0 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించింది ఈ క్వార్టర్ ఫైనల్సులో బదర్స్ క్లబ్ జట్టు పదరన్ రైల్వేస్ టీంతో ఆడుతుంది

మిడిల్ సెక్సుతో ఆలిబేగ్ విజృంభణ

మొదటి ఇన్నింగ్సులో 102 పరుగులు

లండన్, జూలై 18: లార్డ్సులో మిడిల్ సెక్సుతో క్రికెట్ పోటీలో భారత జట్టు మొదటి ఇన్నింగ్సులో 7 వికెట్లకు 378 పరుగులు చేసి డిక్లేర్ చేసింది ఆతరువాతి ఆటలో మిడిల్ సెక్సు వికెట్లను రెండింటిని 25 పరుగులకు పడిగొట్టింది

భారతజట్టు ఆటగాళ్ళలో అల్వాన్ ఆలీబేగ్ చాలా బ్రహ్మాండంగా ఆడి 104 పరుగులు చేశాడు ఇందులో 19 బౌండరీలు కూడా ఉన్నాయి

భారతజట్టు ఇన్నింగ్సును రాయ్, కంట్రాక్టర్‌లు ప్రారంభించి 106 పరుగులు సాధించారు ఇది యీ పర్యటనలో అపూర్వమైన విషయంగా పేర్కొనబడుతున్నది రాయ్ 51 పరుగులు, కంట్రాక్టర్ 55 పరుగులు చేశారు

భారతజట్టు ఆటగాళ్లలో ఉమ్రిగర్, అప్టే, కృపాల్ సింగ్‌లు కూడా బాగా ఆడారు కృపాల్ సింగ్ 58 పరుగులు చేశాడు

కైసింహ అజేయుడుగా ఉండగా ఆటను డిక్లేర్ చేశారు అప్పటికి కైసింహ 7 పరుగులు చేశాడు అవుటుకాలేదు

ఈ ఆటలో గయక్వాడ్ ఆడలేదు రాయ్ కాప్టెన్‌గా వహించాడు

స్కోర్లు:

భారతజట్టు మొదటి ఇన్నింగ్సు రాయ్ 51, కంట్రాక్టర్ 55, పి ఎ చేగ్ 102, జోషీ 11, ఉమ్రిగర్ 51, వడేకర్ 18 అప్టే (నాటౌట్) 89 కృపాల్ సింగ్ 88, కైసింహ (నాటౌట్) 7, ఎక్స్‌ట్రాలు 11 మొత్తం 7 వికెట్లకు 378

బౌలింగ్ వివరాలు

హెప్బర్న్ 18-1-54-0; హూకర్ 18 7-56-0; క్లార్క్ 20-2 61-0, స్మిత్ 51-9-84-4, రివిస్ 9-0 57-1, కీ 17-5-50-1

మిడిల్ సెక్సు మొదటి ఇన్నింగ్స్

ఆర్ ఎ సేల్	0
డబ్ల్యు ఇ రస్సెల్	9
ఆర్ ఎ స్మిత్	0
ఆర్ డబ్ల్యు హూకర్	15
ఎక్స్‌ట్రాలు	1
మొత్తం 3 వికెట్లకు	25

ధర్మనిధుల నిర్వహణ

సమగ్రమైన చట్టంచేయాలని ప్రజ త్వానికి సూచన

హైదరాబాదు జూలై 17 రాష్ట్రంలోని ధర్మనిధుల నిర్వహణకు బొంబాయిరాష్ట్రంలో చేసినట్టు సమగ్రమైన ధర్మనిధుల నిర్వహణ చట్టమును తయారుచేసి అందుకు భిన్నంగా వుంటే శాసనాలన్నింటినీ రద్దుచేయాలని ప్రభుత్వానికి ఒక సూచన అందింది

1959 మార్చి 31 తో అంతమైన సంవత్సరం తెలుగు నిజాం ధర్మనిధి వార్షిక నివేదికలో ధర్మకర్తలు ప్రభుత్వానికి పై సూచన చేశారు

ధర్మకర్తలబాబ్జీ కైసీయార్ జంగ్ (అధ్యక్షుడు), శ్రీ వి పి మీనన్, శ్రీ ఫాబర్స్ అర్జడ్ షీర్ లాలీ తమ నివేదికలో ఈ పంథ్ లోనే ఇంకా ఇల్లా తెలియజేశారు "రాష్ట్రంలో ప్రస్తుతం ధర్మనిధులకు అరడజన్ చట్టాలు పరిస్థితి అంతా గందరగోళంగా వుంటోంది ఇందువలన లిటిగేషన్ తద్వారా ధర్మసంస్థలకు అపచయపరిణామం అవుతోంది బొంబాయి పబ్లిక్ ట్రస్టు చట్టంద్వారా బొంబాయి శాసనసభ ధర్మనిధులకు సంబంధించిన సమస్యను పరిష్కరించినట్లుగా మా అల్లాంటి శాసనం ఈ రాష్ట్రంలో కూడా వుంటే బాగుంటుంది బొంబాయిలో పబ్లిక్ ధర్మసంస్థ పై యాజమాన్యం సీనియర్ న్యాయమూర్తి ఉద్యోగి హోదా గలిగిన ధర్మాదాయాల కమిషనరుకు వుంటే నిధి సక్రమంగా నిర్వహించబడుటకే గాక ధర్మకర్తలకు అవకాశాలుండి అభియం లభిస్తుంది"

ఈ నిధిని నిజాం 1954 జూన్ 14 న రు 6 కోట్ల 90 లక్షలతో ఏర్పాటు చేశారు అయిదేళ్ళలో నిధిలో ఉద్దేశించిన సర్వకార్యాలకు మొత్తం రు 56 లక్షలు పంపిణీ చేసివున్నారు నిధి నిలవ ఇప్పుడు రు 6 కోట్ల 59 లక్షలకు పెరిగింది మార్కెట్టు విలువ ప్రకారం చూస్తే మొత్తం రు 8 కోట్ల 84 లక్షలు వుంటుంది నిధి ఆదాయం మూడు రు 7,68,921 లనుండి రు 84,92,730 లకు పెరిగింది

జాతీయక్షయ నిరోధక కేంద్రం

బెంగుళూరులో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 16 భారత ప్రభుత్వం ప్రపంచ ఆరోగ్యసంస్థ సమితి కాలలనిధి సహకారాలతో, బెంగుళూర్‌లో జాతీయ క్షయవ్యాధి నిరోధక కేంద్రం ఒకదానిని నెలకొల్పింది క్షయవ్యాధికి సంబంధించిన విషయాలలో భారత ప్రభుత్వానికి లోగడ సలహాదారుగా పనిచేసిన డాక్టర్ పి వి శెంజమిన్ యీ కేంద్రానికి డైరెక్టర్‌గా ఉంటారు

కేంద్రరాష్ట్ర స్థాయిలలో క్షయవ్యాధికి సంబంధించిన ప్రణాళికల నిర్మాణంకి తయారుచేయటానికి గ్రామాల్లోను పట్నాల్లోను యీవ్యాధిని అదుపు చేయటంలో పరిశోధన కొనసాగించటానికి యీ కేంద్రం ఉద్దేశించబడ్డది

ఆరోగ్య బీమా సంబంధనలకు సవరణ

న్యూఢిల్లీ, జూలై 16: బీమా చేసుకున్న వ్యక్తులు, క్షయవ్యాధి మానసిక వ్యాధులు యింకా యితర విషయాలు జీవితాలమీద ఉద్యోగం నుంచి తొలగించబడ్డప్పుడు, 12 నెలలవరకు రక్షణ రద్దుచేస్తూ, ఆరోగ్య బీమా సంస్థ, నిన్న యీక్కడి సమావేశమై, ఒక సవరణను ఆమోదించింది పై వెస్పిన జీవితాలు కాక యితరవ్యాధుల విషయంలో అదు నెలలవరకు యీ నిబంధనల క్రింద రక్షణ ఉంటుంది.

హైదరాబాద్‌నగర సోషలిస్టు పార్టీ ఎన్నికలు

హైదరాబాదు, జూలై 17 శ్రీ జి. కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా సిటీ సోషలిస్టు పార్టీ కార్యదర్శిగా ఎన్నికైనారు శ్రీ శివ తపస్వీస్వామిని సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు

ఈ క్రింది వారు జిల్లా సంఘానికి ఎన్నుకోబడ్డారు: శ్రీ ఎస్ రఘువీరరావు, వి సత్యనారాయణరెడ్డి, బద్రినాథ్ పిట్టీ, అబుల్ సుభాన్, శివతపస్వీస్వామి, కె సుబ్రహ్మణ్యం, డి. నరసింహ, జి వి కృష్ణారెడ్డి అగా బషీర్ హసన్, నాగభూషణ్

బౌలింగ్ వివరాలు:

ఈ కేంద్రబాక్ 41-12 2, కైసింహ 31-5-0; ఉమ్రిగర్ 1-0 7 0

పటౌడీ కొత్త రికార్డ్

లండన్, జూలై 11 పటౌడీ నవాబు సుమారుగా చిన్న పటౌడీ మొన్న 17 శతకాలతో కౌంటీ మ్యాచ్ క్రికెట్ జట్టులో ఆటలో 115 పైచిలుకు పరుగులు పూర్తి చేసి కొత్తరికార్డు స్థాపించాడు 89 సంవత్సరాలుగా యింతటి రికార్డును స్థాపించిన వారు లేరు. 1929 లో డి ఆర్ జార్డైన్ 997 పరుగులు చేసి ఒక రికార్డు స్థాపించాడు పటౌడీ యీ రికార్డు కంటే జార్డైన్ రికార్డు తీసివేస్తాడని అనుకొంటున్నారు.



అనకట్టులేక భవనాలు
పిరమిడ్ బ్రాండ్
ఎన్నుకోండి

మీ నిర్మాణపు పనులు ఏమైనా సరే ఆనకట్టలు, భవనాలు, రోడ్లు లేక అంతే పనులు కట్టుటకు మీరు పరిశుద్ధ సిమెంటు ఎన్నుకోండుడు పిరమిడ్ బ్రాండ్ పోర్ట్లాండ్ సిమెంటు కలకత్తాలోని గవర్నమెంటు టెస్టుహౌస్‌లో ఫిజికల్ మరియు కెమికల్ పరిశోధనలకు గావింపబడి, యోగ్యతా పత్రము పొందినది

మీగు, సమృద్ధముగా, మీ నిర్మాణపు పనులకు — చిన్నవికాని, పెద్దవికాని, పిరమిడ్ బ్రాండ్ పోర్ట్లాండ్ సిమెంటు తోడ వచ్చును

తయారు చేయువారు
పన్సంసెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్ నగర్ పి ఓ కర్నూలు జిల్లా
మార్కెటింగ్ ఏజెంటు:
పన్సం ఇండస్ట్రియల్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
సిమెంట్ నగర్ పి ఓ కర్నూలు జిల్లా

PC-451

ఇవి తెలుసుకొని మీరు సుఖపడండి

సంతాన నియంత్రణ అనుసరించుటకు కూడా, అవసరమగు సంగులు లేకుండా పిల్లల పుట్టకుండా చేసుకోగడానికి ప్రతి ఇంటిలో వివిధ రకాలలో కల ప్రముఖ కాన్డమ్స్, నమ్మకముగా కనుగొన్న, 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అలా సంతానమే లేనివారికి అంగలు కారణాలు, కలిగేమార్గాలు, సుఖప్రసవానికి గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పసిపిల్లలకు పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు అవుపడని పొట్ట తొలుగుటలో పనా ఎస్ మూత్రయంత్ర సంకోచం అనే పుస్తకంలో వ్రాశారు అనే సంతాన సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం మీగా తదితర తీగలకు పుస్తకం ఇది క్రింద కోటా చేసి పోస్టుద్వారా పంపబడును మూర్తి & విశాఖపట్నం 88, పీటర్సన్‌రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టుద్వారా పంపబడును

SWASTIK

దినదినానికీ, దినదినానికీ...